

వల్మిడిలో వాల్మికి జయంతి వేడుకల్లో పాల్గొన్న శంకరమంచి శ్యాంప్రసాద్

## 'వాల్మికి సందేశం నవతరానికి స్ఫూర్తి'

పాలకుర్తి, అక్టోబర్ 28 : వాల్మికి అందించిన సందేశ స్ఫూర్తి నవ తరానికి చైతన్య కాంతి అని, ఆయన జీవన అనుసరణ అందరికీ మహోన్నత మార్గమని, ఆయన అడుగు జాడల్లో యువత నడవాలని సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ తెలిపారు. శనివారం వాల్మీకి మహర్షి జయంతిని పుస్కరించుకొని వల్మిడి గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మునులగుట్ట వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శ్యాంప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ వారసత్వ సంపదగా అలరారుతున్న వల్మిడి గ్రామ వైభవాన్ని వాల్మికి మహాముని స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్నారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ వీరమల్ల జైహింద్, సర్పంచ్ కత్తి సైదులు, ఎంపీటీసీ సోమనారాయణ, చరిత్రకారుడు కేవీజీకే ఆచార్యులు, అర్చకుడు కళ్యాణ సుందరాచార్యులు, ఉపసర్పంచ్ సైదులు, దేవస్థాన కమిటీ సభ్యులు మల్లారెడ్డి, పర్వతి వెంకటయ్య, పూజరి మధు, చిలకమారి సోమేశ్వర్, మారిపల్లి అంజయ్య, శంకర్‌మంచి శ్రీకాంత్‌శర్మ, శ్రీశైలం, బ్రహ్మాచారి, సుధాకర్, వెంకన్న, సోమన్న, గోపాల్, బీమన్న, అనిల్‌కుమార్, తండ రాము, సురేందర్, ఎల్లయ్య, అశోక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేడరాపు సుధాకర్

## మంత్రి ఎర్రబెల్లిని నిందించడం తగదు

- ఝాన్సీరెడ్డి ఇప్పటికీ నువ్వు విదేశీయురాలివే
- బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడారపు సుధాకర్

కొడకండ్ల, అక్టోబర్ 28 : పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా నేనే అంటూ ఇన్ని రోజుల ప్రగల్భాలు పలికిన ఝాన్సీరెడ్డి, నేడు తనకు పౌరసత్వం రాకుండా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అడ్డుకున్నారని నిందించడం మూర్ఖత్వమే అని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డా.మేడారపు సుధాకర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కొడకండ్ల, తొర్రూరు, పెద్ద వంగర, దేవరుప్పుల, రాయపర్తి, పాలకుర్తి మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం శనివారం జరిగింది ఈ సమావేశానికి మేడరాపు సుధాకర్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీరెడ్డి భారత ప్రభుత్వాన్ని తప్పుడు సమాచారంతో మోసం చేసే ప్రయత్నం చేయగా అది గుర్తించిన భారత ప్రభుత్వం భారత పౌరసత్వం ఇవ్వకుండా తిరస్కరించిందన్నారు. ఈ విషయాన్ని దాచిపెడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పౌరసత్వం రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణ చేయడాన్ని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, పూటకో మాట మార్చే ఝాన్సీరెడ్డికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ప్రజాభిమానం ఉన్న నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష మెజార్టీతో గెలువడం ఖాయమని, భారత పౌరసత్వం రాని ఝాన్సీరెడ్డి ఇప్పటికీ విదేశీయురాలే అని అన్నారు. సమావేశంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గిలకత్తుల సోమశేఖర్, ధరావత్ రాహుల్‌గాంధీనాయక్, పందెనబోయిన మధు, మేడి రాకేశ్, సత్తూరి నాగరాజు, పానుగోత్ ప్రదీప్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

నర్మెట, అక్టోబర్ 28 : మండలంలోని వెల్దండ గ్రామంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి వంగ రవి తండ్రి వంగ రామస్వామి శనివారం మృతిచెందాడు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గుమ్ముల అంజయ్య మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, నాయకులు జంగిటి అంజయ్య, నీరేటి సుధాకర్, కంతి రాజలింగం, బెడుదం సుధాకర్, జాగృతి మండల అధ్యక్షుడు బైరగోని మోహన్, కాదునూరి అమర్‌నాథ్ పాల్గొన్నారు.



కొడకండ్ల : పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి




మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నీలిబండ తండా కాంగ్రెస్ నాయకులు

# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- శాసనసభ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం ఖాయం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి/కొడకండ్ల, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్న నేపథ్యంలో వివిధ పార్టీల కార్యకర్తలు ఆకర్శితులై, కేసీఆర్ వెంటే మేమని బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం కొడకండ్ల మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, పాలకుర్తి మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీగా చేరారు. క్యాంపు కార్యాలయంలో కొడకండ్ల మండలంలోని నీలిబండ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాంకుడోత్ రాజారామ్, గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎండీ మహబూబ్‌పాషా, శేంషొద్దిన్ మొండ్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎండీ లతీఫ్ ఆధ్వర్యంలో 100మంది, తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొండ కొమురయ్యయాదవ్, సాధుల అంజయ్య సంపత్ ఆధ్వర్యంలో 50మంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలు కప్పి మంత్రి వారిని ఆహ్వానించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో, కొడకండ్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన మండలంలోని బోడోని కుంట తండా, గిర్నితండా, మైదాం చెరువు తండా, నీలిబండ తండా, రామేశ్వరం, కడగుట్ట తండా, హక్య తండా, కార్యకర్తలతో విడివిడిగా సమావేశం ఏర్పాటు చేసి మంత్రి వారితో మాట్లాడారు. మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మినీ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు.

కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, వేల కోట్లతో అనేక సంక్షే మ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో బీఆర్ఎస్‌కు ఎదురులేద న్నారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. అదేవిధంగా మండలంలోని ఏడునూతుల, పాకాల గ్రా మాల నుంచి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరగా మం త్రి వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కొడ కండ్లలో డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ ధరావత్ జ్యోతి, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మాభిక్షపతి, మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, ఏఎంసీ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ అసీఫ్, కోటగిరి కుమార్, బోయిని రమేశ్ పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లికే మా మద్దతు

### స్పష్టం చేసిన నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

పాలకుర్తి అక్టోబర్ 28 : కుల వృత్తిదారులకు అండగా నిలిచి వారి అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పాలకుర్తి నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు స్పష్టం చేశారు. శనివారం సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి సోమశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు కలిసి తమ మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ముక్కెర సోమయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల సోమేశ్వర్, కోశాధికారి జంపాల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు జంపాల కృష్ణ, కార్యదర్శి గొల్లపల్లి రాజశేఖర్, సహాయ కార్యదర్శి జంపాల సోమన్న, ప్రచార కార్యదర్శి జంపాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అన్నందాస్ హరీశ్, పగిడిపాల శేఖర్, గొల్లపల్లి సాయి, మాజీ అధ్యక్షుడు గొల్లపల్లి సోమయ్య, గొల్లపల్లి గణేశ్, సోమనర్సయ్య, నర్సయ్య, శ్రీధర్, సంతోష్, స్వామి, దామోదర్, అశోక్, సోమనారాయణ, సురేశ్, శ్రీకాంత్, వంశీ, కార్తీక్, వెంకటేశ్, సుధీర్, అంజయ్య మంత్రిని కలిసిన వారిలో ఉండగా, కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు పాల్గొన్నారు.



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసిన నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు

నర్మెట, అక్టోబర్ 28 : మండలంలోని జడ్పీఎస్ఎస్ వెల్దండ పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతిని శ్రీ వివేకానంద ఉపాధ్యాయ పొదుపు సంఘం నర్మెట వారి ఆధ్వర్యంలో శనివారం అందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కాసర్ల వరుణ్, టీ చరణ్, చెక్కిళ్ల అఖిలకు ఒక్కొక్కరికి రూ.1016లతోపాటు వివేకానంద జ్ఞాపికను అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి శాడ రవి, అంకం రాజకిరణ్, బానోత్ హరిలాల్, తాటికొండ పెద్దన్న పాల్గొన్నారు.

## 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి'

పాలకుర్తి అక్టోబర్ 28 : అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి పశ్చిమ దేశాల అండతో అక్టోబర్ 7వ తేదీ నుంచి ఇజ్రాయిల్ పాలస్తీనాపై సాగిస్తున్న యుద్ధకాండను, అమానుష దాడులను తక్షణమే ఆపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న కోరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 20రోజులుగా ఇజ్రాయిల్ పాలస్తీనాపై గజాను కేంద్రంగా చేసుకొని భీకర వైమానిక దాడులతో యుద్ధకాండను కొనసాగిస్తుందన్నారు. ఇజ్రాయిల్ అమానుష దాడుల్లో చిన్నారులతో సహా అనేక మంది మృత్యువాత పడ్డారని, వేల సంఖ్యలో భవనాలు నేటిమట్టమయ్యాయని తెలిపారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వెంటరు ఆపాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, కొమురయ్య, షరీఫ్, ఎల్లయ్య, భాస్కర్, రామచంద్రు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పోలింగ్ ఆఫీసర్

- గడప దాటలేని వారికోసం ఎన్నికల కమిషన్ నూతన నిర్ణయం
- వివరాలు సేకరిస్తున్న బీఎల్వోలు

లింగాలఘనపురం, అక్టోబర్ 27 : గడప దాటలేని స్థితిలో ఉన్న ఓటర్లకు ఎన్నికల కమిషన్ ఈ పర్యాయం ఓ అత్భుత అవకాశాన్ని కల్పించింది. ఇంటి దగ్గరికే పోలింగ్ అధికారిని పంపించి వారికి ఓటు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. నడవలేని దివ్యాంగులు, అనారోగ్యానికి గురై మంచం పట్టిన వారికి, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ఇప్పటి వరకు ఆయా రాజకీయ పార్టీల కార్యకర్తలు ఎరవేసేవారు. వారిని అనుమతులున్నంత వరకూ తమతమ వాహనాల్లో తీసుకెళ్లి, అవసరమైతే చేతులపై మోసుకెళ్లి ఓట్లు వేయించుకునే వాళ్లు. ఆయా కార్యకర్తలు అందించిన సాయానికి అనుకూలంగా ఇష్టం లేకున్నా విధిలేక ఆయా వృద్ధులు, బాధితులు ఓట్లు వేసేవారు. అలాంటి వారికోసం ఎన్నికల కమిషన్ ఈ పర్యాయం నూతన ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటి దగ్గరికే పోలింగ్ అధికారిని పంపించి వారు ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు కలిగిస్తోంది. అలాంటి వివరాలను సేకరించి ఫాం-12 ద్వారా వివరాలను బీఎల్‌వో(బూత్‌లెవల్ ఆఫీసర్) ఉన్నతాదికారులకు నివేదికను అందిస్తున్నారు. దీని ద్వారా ప్రత్యేకంగా ఆయా ఇళ్లవద్దకే పోలింగ్ ఆఫీసర్లు వెళ్లి ఓటు వేయించుకోనున్నారు. బీఎల్‌వోలు ఆ పనిలో నిమగ్నమవడంతో ఇంటికే పరిమితమై గడపదాటలేని స్థితిలో ఉన్న ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.